వియన్నా, డిసెంబరు 19 — తమ మీద పార్టీ మంచి చెకోస్లొవాకియా మాజీ ప్రధాని శ్రీ అలెగ్జాండర్ డుబ్చెక్‌ను బహిష్కరించినట్లు పార్టీ పత్రిక "రూడ్ ప్రావో" నేడు ప్రకటించింది.

### 1971 లో మీ అదృష్టం

ఏదైన ఒక పుష్పం పేరున్ను, మీ చిరునామాయన్ను వ్రాసిన ఒక పోస్టు కార్డు మాత్రం పంపండి. మీకు వచ్చే 12 నెలలలో వ్యాపారంలో లాభ నష్టములు ఉద్యోగంలో ప్రమోషన్లు, ఇబిసీ, పంటా సం. వివాహం కొన్యం, మొదలైన వివరములు, దుష్గ్రహ నివారణలకు శాంతి విధానములతోపాటు దు. 1—25 వైపలకు సంబంధించిన ముఖ్యమైన విషయములు తెలియగలవు.

PT. DEV DUTT SHASTRI
RAJ JYOTISHI (AJV)
P. B. 86, JULLUNDUR CITY


వైద్య నిపుణులు రాక

చర్మవ్యాధులు. ఆస్త్మా, నరములు బలహీనత నిపుణులు

మా ప్రధాన వైద్యులు Dr. R. V. రావు గారు (R. M. P. and S. M. P.) కింది కేంద్రములకు వస్తున్నారు. కామర, కొల్లి, తెల్లమల్ల, మేహమద్నగర్. పరకాల. ఆస్త్రా, దగ్గు, కొమ్ముకాపం. నరములబలహీనత ధాతుబలహీనత జీవితమంతా లేనివారు. వెంటనే మా వైద్యులను సంప్రదించి మందులు పుచ్చుకొనండి.

పర్యటన కార్యక్రమం

| తేది | వారం | ప్రదేశం |
|---|---|---|
| 21 | రామచంద్రపురం | కాంతి విలాస్ (మెయిన్ రోడ్) |
| 22 | తాడేపల్లిగూడెం | కాంతి విలాస్ (రైల్వే స్టేషన్ దగ్గర) |
| 23 | విజయవాడ | మోహన్ కేఫ్ (సామా రంగారావు రోడ్) |
| 24 | గుంటూరు | ఉడిపి శ్రీకృష్ణ విలాస్ (పేవర్ రోడ్) |
| 25 | చీరాల | శివన్ లాడ్జి |
| 26 | ఒంగోలు | హోటల్ అభిలాష్ (బస్‌స్టాండ్ దగ్గర) మెయిన్ రోడ్ |
| 27 | నెల్లూరు | శ్రీ కోమల లాడ్జి |

శ్రీ జి. వి. వి.

సంప్రదించవలసిన చిరునామా: ఉప్పరిపల్లి పాతపేటకు సంప్రతింపునకు పిన్ నం. 00

Karthikeya Vaidyasalai,
PALANI P.O. (Tamil Nadu


## రైతులకు ఆప్తబంధువు శ్రీ వెంకట సుబ్బయ్య

### ఆయన స్మారకసభలో శ్రీ రంగా ప్రభృతుల జోహార్లు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

పంటపాలెం, డిసెంబర్ 19 — ఆంధ్ర దేశంలో 50 సంవత్సరాల పాటు నిస్వార్థంగా ప్రజాసేవ చేస్తూ రైతు, రైతు కూలీల అభ్యున్నతికి అవిరళ కృషిచేసిన మహా వ్యక్తి శ్రీ కొనా వెంకట సుబ్బయ్య అని నేటి సాయంత్రం ఇక్కడ జరిగిన సంతాప సభలో పలువురు వ్యక్తులు ప్రశంసించారు.

సమావేశానికి రాష్ట్ర స్వతంత్రపార్టీ అధ్యక్షులు శ్రీ ఆచార్య అధ్యక్షత వహిస్తూ స్వర్గీయ వెంకట సుబ్బయ్య రైతు ఉద్యమ నిర్వహణలో ఎన్ని అవాంతరాలు వచ్చినా తలవంచకుండా మెట్ట పర్యటనలు సలిపి పరిస్థితులను తక్కుదిద్దే వారని అటువంటి కొత్త పంథా రాష్ట్ర దౌర్భాగ్యమని అన్నారు.

స్వతంత్రపార్టీ నాయకులు శ్రీ ఎన్. జి. రంగా మాట్లాడుతూ సంతాప సభ ఆంధ్ర దేశానికి అంతకూ సంతాపదినమని అన్నారు. రైతులకు ప్రతినిధి శ్రీ వెంకట సుబ్బయ్య అని అన్నారు. శ్రీ వెంకట సుబ్బయ్య ఆత్మ రైతుఉద్యమంలో ఎల్లప్పుడూ వుండగలదని కూలీలకు ఆయన గురువని, రైతులకు ఆయన సేవకుడని అన్నారు. రైతు పురోభివృద్ధికి ఆయన జీవితాన్ని దారపోశారని అన్నారు.

శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య తమ సంతాపాన్ని తెలియ చేస్తూ శ్రీ వెంకట సుబ్బయ్య క్రమశిక్షణ గలవారని, శ్రీ రంగా నాయకత్వాన రైతు ఉద్యమంలో పాల్గొని కుడి భుజంలా వ్యవహరించారని ఆయన సేవలకు అనుగుణంగా స్మారక చిహ్నాన్ని వెంకొల్పాలని సూచించారు.

శ్రీమతి భారతీదేవి రంగా మాట్లాడుతూ శ్రీ వెంకట సుబ్బయ్యను తాము పెద్దన్న గారిలా భావించేవారమని రైతు ఉద్యమంలో ఆయన అనేక బాధలు ఎదుర్కొన్నారని, భారీని ఆదర్శంగా పెట్టుకొని యువ కార్యకర్తలు వ్యవహరించాలని అన్నారు.

శ్రీ సుంకర సత్యనారాయణ మాట్లాడుతూ, వీరికి విజయవాడకి మాదుపేరు శ్రీ వెంకటసుబ్బయ్య అని అన్నారు.

పండిత శ్రీ గొట్రెపాటి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ స్వర్గీయ వెంకటసుబ్బయ్య ఏ పదవిని ఆశించక ప్రజా సేవకుడుగానే వున్నారు అన్నారు.

శ్రీ గొట్రెపాటి జీవిత చరిత్రను శ్రీ వి. వి. నరసింహారావు వివరించారు.

శ్రీయుతులు యస్. వి. వి. చౌదరి, హెచ్. ఆర్, కాయోజీరావు, తల్లగుళ్ళ నాగభూషణం, కొమ్మారెడ్డి పానయ్యచౌదరి, క్రొవ్విడి సూర్యనారాయణ, గాదిరెడ్డి రామచంద్రరావు, వేమూరి హనుమంతరావు, చేవగోపాల కృష్ణమూర్తి, కొలాడు వెంకటేశ్వర్లు, మండలి వెంకటస్వామి వ్రభృతులు స్వర్గీయ వెంకట సుబ్బయ్య సేవలను కొనియాడుతూ ప్రసంగించారు.

సమావేశానికి వందలాది శ్రీ పురప్రముఖులు హాజరయ్యారు. రాష్ట్రంలోని అనుభవాలు సంతాప సందేశాలను పంపారు. పలువురు సంతాపం తెలిపారు.

తొలుత శ్రీ వి. వెంకటేశ్వరరెడ్డి స్వాగతం చెప్పారు.

శ్రీ గొట్రెపాటి చంద్ర శేఖరరావు కృతజ్ఞతలు తెలియచేశారు.

## హైదరాబాదు ఫెర్టిలైజర్ల ఫ్యాక్టరీ విక్రయించే ఉద్దేశం

### విరమించాలని ప్రభుత్వానికి ఉపసంఘం సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 20 — హైదరాబాదు కెమికల్స్ ఫెర్టిలైజర్ల కంపెనీని ఒక ప్రైవేటు సంస్థకు విక్రయించాలన్న ఉద్దేశాన్ని విరమించుకోవాలని ఫ్యాక్టరీ నిర్వహణ, అభివృద్ధి వ్యవహారాల ఉపసంఘం రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది.

ఫ్యాక్టరీని పునరుజ్జీవం చేయడానికి పీలవుతుందన్న ఆశాభావాన్ని ఉపసంఘం వ్యక్తంచేసింది.

ఉపసంఘం నివేదికను తెలంగాణ ప్రాంతీయ సంఘ అధ్యక్షులు శ్రీ జె. చొక్కారావు కార్యనిర్వాహక సంఘానికి సమర్పిస్తూ, ఆ నివేదికలో ఒక సభ్యుడైన ఒక పరిశ్రమల నిపుణుడి ఫెర్టిలైజర్ల ఫ్యాక్టరీకి మేనేజింగ్ డైరెక్టరుగా నియమించాలని, సంస్థ నిర్వహణ విషయంలో ఆయనకు పూర్తి అధికారాలు యివ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఫెర్టిలైజర్ల కంపెనీ నిర్వహణపై ఉపసంఘం చేసిన తీవ్ర విమర్శలో ఈ సంస్థలో ఇప్పటికి వున్న ఆరోగ్య వాతావరణం గురించి ప్రస్తావించి ఏ ప్రైవేటు పరిశ్రమలోనైనా ఇది (దినాలకొదుతనం) వున్నదేనన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. లక్షలాది రూపాయల మేరకు ద్రవ్యాన్ని ఎలాంటి పరిశీలనను యివ్వకుండా ఒక సంస్థకు ప్రభుత్వం మదుపు పెడుతున్నదని, ప్రభుత్వ రంగంలో ఒక పరిశ్రమ ఇలాంటి దైన్య పరిస్థితులలో వుండడం అత్యంత విచారకరమని విమర్శించింది. ఈ సంస్థ పరిస్థితులను మెరుగుపరచడానికి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని, సంస్థ నిర్వహణలో మార్పులు తీసుకొనిరావడానికి దీనిని అనుభవజ్ఞులైన సాంకేతిక నిపుణులకు అప్పగించాలని సూచించింది. ఫెర్టిలైజర్ల ఫ్యాక్టరీ నిర్వహణ వ్యవహారాలు మెరుగుపరచడానికి ప్రభుత్వం ఈ విధంగా సత్వర చర్యలు తీసుకోవాలని ఉపసంఘం పేర్కొన్నది.



కంకిపాడు సమితి గొల్లగూడెం హరిజన కాలనీకి డి. ఐ. జి. శ్రీ కృష్ణమాచార్యులు శంఖుస్థాపన చేసినప్పటి చిత్రం. జిల్లా కలెక్టర్ శ్రీ సి. ఎస్. శాస్త్రి, సమితి అధ్యక్షులు శ్రీ పిడకిటి మాధవరావులను కూడా చిత్రంలో చూడవచ్చు.

## నెల్లూరు జిల్లాలో అనావృష్టి పరిస్థితి

### సహాయక చర్యలు గైకొనాలని ముఖ్యమంత్రికి శాసనసభ్యుల విజ్ఞప్తి

నెల్లూరు, డిసెంబరు 20 —

నెల్లూరు జిల్లాలో ఆరింట అయిదు వంతుల ప్రాంతంలో తీవ్రమైన కాటక పరిస్థితులు ఏర్పడ్డాయి.

గత రెండు దశాబ్దాలలో కనివిని ఎరుగని తీరులో ఈశాన్య ఋతుపవనాలు విఫలం కావడంవల్ల అక్టోబరు, నవంబరు మాసాలలో అనావృష్టి పరిస్థితులు ఏర్పడి జిల్లాలోని మెట్ట, మాగాణి పైర్లకు అపారమైన నష్టం వాటిలుతున్నది.

ఈ ఏడాది ఇక్కడి వర్షపాతం తీరు తెన్నులను పరిశీలిస్తే వాతావరణ పరిస్థితులు విచిత్రంగాను, మామూలుకు భిన్నంగాను వున్నట్లు తోస్తున్నది.

మెట్ట తాలూకాలలోని పంటల పరిస్థితి చాల ఆందోళనకరంగా వున్నది.

పెన్నా డెల్టా ఆయకట్టు క్రింద వున్న నెల్లూరు, కోవూరు తాలూకాలలో వేసిన లక్ష 50 వేల ఎకరాల పరిస్థితి కూడా ఏమీ ప్రోత్సాహకరంగా లేదు.

డెల్టా ప్రాంతంలో తేలికగా నీరు అందే మరూరు లక్ష ఎకరాలలో వేసిన పరిస్థితి వల్ల ఎంత పలహాయిత వస్తుందో అంతకూ వేసే చెప్పడం కష్టమైపోయింది.

ఈ లక్ష ఎకరాలలో ఇంచుమించు మామూలు స్థాయిలోనే పంట రాబడి అవుతుందికాని ఎంత అధికంగా పండడానికి అవకాశంలేదు. పెన్నా డెల్టా క్రింద వున్న మిగతా 50 వేల ఎకరాలు దూరదూరంగా వున్న కారణాన వాటిలో వేసిన పరిస్థితి సకాలంలో నీరు అందడం లేదు. ఈ సంవత్సరం నవంబరు, డిసెంబరు మాసాలలో ఈ పైర్లకు నీరుసరిపడా కారణాన అవి నీటిలో ఉడవలేదు.

ఉలిగాలి, మంచు వివరీతంగా వున్న కారణాన పరిస్థితి ముఖ్యంగా మొలకొలుకులు దాన్యం పైర్లు తెగులువస్తే ప్రమాదం ముంచుకొని వచ్చింది.

మొక్కల పరిరక్షణకు సకాలంలో తర్వాత తీసుకొనవలసిందని అధికారులు రైతులకు సలహాలు ఇవ్వడం జరుగుతున్నది.

వర్షాధారం కలిగిన నాన్ డెల్టా ప్రాంతంలోని మరూరు లక్ష ఎకరాలలో పరిస్థితి వేయనిదీవున్నది.

అన్ని మెట్ట తాలూకాలలోని చెరువుల క్రింద వల్లపూసగా అయ్యే లక్ష 50 వేల ఎకరాలకు చెరువులలో నీరు లేని కారణాన ఈ పొలాలలో వేసిన పరిస్థితి ఎండుకూ కొరగాకుండా పోతున్నాయి. వర్షాలు అడుమలో పడివుంటే చెరువులలోనికి నీటికి నీరు లభ్యమయి వుండే పైర్లు దెబ్బతిన్న ఈ పొలాలను పశువులను మేపుకొనడానికి పశువుల నీడులుగా ఉపయోగించవలసిన పరిస్థితి ఏర్పడింది.

గత సెప్టెంబరు వెలాఖరులో చెదురు మదురుగా పడిన వర్షాలను చూడకొని అన్ని మెట్ట తాలూకాలలోని రైతులు తొన్న పైర్లు వేశారు.

అనావృష్టి పరిస్థితులవల్ల వాడవేసిన తొన్న పైర్లు దెబ్బతినిపోయే ప్రమాదం ఏర్పడింది. కొన్ని చోట్ల కొద్ది కొద్దిగా వేసిన తొన్న పైర్లు కొంతవరకు ఎన్నవత్వగా వున్నాయి.

27 వేల ఎకరాలలో వేసిన వేడుశనగ పైర్లువల్ల చాల స్వల్ప పలహాయం వచ్చే మాదనలు కనపడుతున్నాయి. 10 వేల ఎకరాలలో వేసిన వర్జీనియా పొగాకు పైర్లు, 20 వేల ఎకరాలలో వేసిన మిర్చి పైర్లు కూడా దెబ్బతిన్నవి.

### శాసన సభ్యుల రాయబారం

నెల్లూరు జిల్లాలోని శాసనసభ్యులు అందరు జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ ఎం. గోపాలకృష్ణారెడ్డి వారు కలసుకొని రాష్ట్ర ముఖ్యమంత్రిని జిల్లాలో ఏర్పడిన అనావృష్టి పరిస్థితులను, వాటి పరిణామాలను వివరించి నెల్లూరు జిల్లా ఇతర జిల్లాలకన్నా దారా వెనుకబడి వున్నటు తెలియజేశారు. ఈ జిల్లాలో కమ్యూనికేషన్లు, విద్యుత్శక్తి సరఫరా ఏర్పాట్లు, వ్యవసాయ, వీటి వసతులు, పరిశ్రమలు, విద్యా సౌకర్యాలు అంతంత మాత్రంగా వున్నట్టు వారు ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు.

నెల్లూరు జిల్లా వెనుకబడడానికిగల కారణాలను పరిశీలించి జిల్లా అభివృద్ధిలోను సూచనలు చేయగల ఒక ఉన్నతాధికారుల సంఘాన్ని నియమించాలని ముఖ్యమంత్రికి వారు సూచించారు.

ఉదయగిరి, అత్మకూరు, కావలి తాలూకాలలో అభివృద్ధికి నిర్దేశించిన ప్రగతి కార్యక్రమాల అమలుకు 75 లక్షల రూపాయలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టరు చేసిన సిఫారసు ఇంకా కార్యరూపం దాల్చలేదన్న విషయాన్ని శాసనసభ్యులు ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. అనావృష్టి లోనైన ఈ ప్రాంతాలలో పలహారం కార్యక్రమాలు అమలుజరగక పోతే స్థానికులు ఇతర ప్రాంతాలకు వలస పోయే పరిస్థితి ఏర్పడుతుందన్న భయాన్ని వారు వ్యక్తంచేశారు.

జిల్లాలో ఐదు సంవత్సరాలక్రింద చిన్న తరహా నీటి వనరుల వద్దన్న పథకాలను అమలుకు తీసుకోనడం జరిగిందని, అవి ఇంకా పూర్తికాలేదని, నిర్మాణ దశలోవున్న ఈ పథకాలు పూర్తికావడానికి 75 లక్షల రూపాయలనుంచి 80 లక్షల రూపాయలవరకు కావలసివున్నదని వారు చెప్పారు. వీటిని పూర్తిచేయడానికి, ఇతర అభివృద్ధి కార్యక్రమాలను అమలుజరపడానికి ప్రభుత్వం రెండు కోట్ల రూపాయలు జిల్లాకు కేటాయించేటట్టు చూడవలసిందని శాసన సభ్యులు ముఖ్యమంత్రిని అభ్యర్థించారు.

అనావృష్టి లోనైన తాలూకాలలో కనుక, ఉద్యోగాల పనూళ్ళు రాయడా చేయాలని జిల్లా కలెక్టరుకు ఉత్తర్వులు జారీచేయాలని నెల్లూరు, కోవూరు తాలూకాలలోని కనిగిరి, సర్వేపల్లి నియోజకవర్గాలకు శ్రీ సి. కెశవ్ వీరు వెంటనే అండేటట్టు చూడాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ నీటిలో రిజర్వాయర్ల ఆయకట్టు క్రింద వున్న వరి పొలాలకు నీరు పెట్టుకొనడానికి నీటిని వదులుతుందని వారు తెలియచేశారు.

ముఖ్యమంత్రిని కలుసుకున్న ప్రతినిధి వర్గంలో సర్వశ్రీ వి. పానిరెడ్డి, ఏ. వెంకట సుబ్బయ్య, ఓ. వెంకట సుబ్బయ్య, సి. రామచంద్రారెడ్డి, జి. సుబ్బానాయుడు, వేమారెడ్డి వెంకటరెడ్డి, డి. నరసింహం, (శాసన సభ్యులు) జి. రామచంద్రారెడ్డి, వి. వి. వి. ఆర్. కె. యోగేంద్ర, డి. రామగోపాల్ రెడ్డి (శాసనమండలి సభ్యులు) నెల్లూరు జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ ఎం. గోపాల కృష్ణారెడ్డి కలరు.

నెల్లూరు జిల్లా శాసనసభ్యుల ప్రతినిధి వర్గం తరపున శ్రీ దనెంకుల నరసింహం సభ్యులు రాష్ట్ర ముఖ్యమంత్రికి సమర్పించిన మెమొరాండంలో నెల్లూరు జిల్లాలోని కాటక పరిస్థితులను వివరించి పరిస్థితులను మెరుగుపరచడానికి శాశ్వత ప్రాతిపదికపై సహాయక చర్యలను ప్రభుత్వం తీసుకొనే ఉలు చూడాలని కోరారు.

ఉదయగిరి, కావలి అత్మకూరు తాలూకాలలో వర్షాభావంవల్ల ఏర్పడిన కాటక పరిస్థితులను పేర్కొంటూ ఆ ప్రాంతాలలో నీటి కొరత తీవ్రంగా వున్నటు ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. నెల్లూరుజిల్లాలోని అనావృష్టి ప్రాంతాలలో వెంటనే సహాయక చర్యలు తీసుకొనడానికి వారు ప్రభుత్వానికి 14 మూడనలు చేశారు.

### శ్రీ జి. సి. కొండయ్య ప్రభృతుల విజ్ఞప్తి

నెల్లూరు జిల్లాలోని మెట్ట ప్రాంతాలలో అనావృష్టివల్ల ఏర్పడిన కాటక పరిస్థితులను వివరిస్తూ ఆంధ్ర కాంగ్రెసు కార్యదర్శి శ్రీ జి. సి. కొండయ్య, జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఆర్. మందరరామరెడ్డి ఒక సంయుక్త ప్రకటన చేశారు. ఉదయగిరి, కావలి, అత్మకూరు రాపూరు, వెంకటగిరి సూళ్లూరుపేట ప్రాంతాలు, గూడూరు, నెల్లూరు, కోవూరు తాలూకాలలోని మెట్ట ప్రాంతాలలోని రైతులకు శిస్తురెమిషన్ యిస్తూ వారికి ఎదోనవసరమైన ఇతర సహాయకచర్యలుతీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

నెల్లూరు జిల్లాలో వ్యవసాయంఅభివృద్ధికి దోహదం చేసే పోషకాల ప్రాజెక్టును వెంటనే నిర్మించవలసిన అవసరం ఎంతైనా వున్నదని శ్రీ కొండయ్య ప్రభృతులు ప్రకటనలో పేర్కొనారు.

## నెల్లూరునుంచి "సోమశిల" రైలు

### 22 వ తేదీన ఢిల్లీ యాత్ర

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, డిసెంబర్ 20 — ఇక్కడ నుంచి 22 వ తేదీన ప్రత్యేక "సోమశిల" రైలు అయిదు వందల మంది ప్రతినిధులతో అయిలుదేర నున్నది.

హైదరాబాద్, న్యూఢిల్లీ, చండీఘర్, బొంబాయి ప్రాంతాలలో వీరు పర్యటిస్తారు. జిల్లాలోని శాసన సభ్యులు, పలువురు అధ్యక్షులు, ఇతర రైతులు ఈ రైలులో బయలుదేరి రాష్ట్ర ముఖ్యమంత్రి, ఇతర మంత్రులతో కలసి సోమశిల ప్రాజెక్టు గురించి చర్చలు జరుపుతారు.

కేంద్ర స్థాయిలో మంత్రులు శ్రీ కె. వి. రఘునాథరెడ్డి డాక్టర్ కె. ఎల్. రావు, శ్రీ కొత్త రఘురామయ్యతో చర్చలు జరిపి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీతో మాట్లాడుతూ సోమశిల ప్రాజెక్టును వెంటనే పరిశీలనలో చేర్చవలసిందిగా వివరిస్తారు.

కొట్టి ప్రాజెక్టులను కూడా వీరు చూస్తారు. ఈ యాత్రకు జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ మిదదూరి గోపాలకృష్ణారెడ్డి, శ్రీ గుమ్మపాటి రామచంద్రారెడ్డి నాయకత్వం వహిస్తున్నారు.

## మార్కాపురం, దర్శి తాలూకాలకు సాగర్ నీరు సరఫరా

### శాసనసభ్యులచే ముఖ్యమంత్రికి మెమొరాండం సమర్పణ

హైదరాబాద్, డిసెంబరు 20 — మార్కాపురం, దర్శి, పొదిలి, కనిగిరి, కందుకూరు తాలూకాలకు నాగార్జునసాగర్ నీటిని సరఫరా చేయాలని కోరుతూ శాసనసభ్యులు శ్రీఆర్. మహానందం, శ్రీ పూల సుబ్బయ్య, శ్రీ కె. నారాయణస్వామి ముఖ్యమంత్రికి ఒక మెమొరాండం సమర్పించారు.

## కడచిన దశాబ్దంలో ఇండియా ఆర్థిక ప్రగతి

### ప్రపంచం బ్యాంకి నివేదికలో వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 20 —

గత దశాబ్దంలో ఇండియా ఆర్థికంగా తగిన ప్రగతి సాధించిందని, 1969—70 లో జాతీయ ఆదాయం అయిదు శాతం పెరిగిందని ప్రపంచం బ్యాంకి ప్రకటించిన ఒక నివేదికవల్ల తెలుస్తున్నది.

"భారతదేశంలో ప్రపంచం బ్యాంకి కార్యకలాపాలు" అన్న అంశంపై ఈ నివేదిక ఉయారుచేయబడింది.

రెండు సంవత్సరాల దుర్భిక్షం, పారిశ్రామిక మాంద్యం, ద్రవ్యోల్బణం తరువాత భారతదేశ ఆర్థిక స్థితి 1967 నుంచి అభివృద్ధి చెందుతున్నదని ఈ నివేదిక బట్టి తెలుస్తున్నది.

"సాంకేతిక పద్ధతులను ఉపయోగించడం ద్వారా ఆహార ధాన్యాల ఉత్పత్తి తగిన పరిమాణంలో సాధింపబడగలిగాయి. అనాదియంత్రణ కార్యక్రమాలకి పునాదులు పడినవి. పారిశ్రామిక ఉత్పత్తి, ఎగుమతులు పెరుగుతున్నవి" అని నివేదికలో వివరించారు.

"రాబడి పెరుగుదలకు వ్యవసాయరంగం బాగా తోడ్పడింది. 1967—68 1969—70 సంవత్సరాలలో దాదాపు హెచ్చుగా సంపదలు నందినవి. గత దశాబ్దపు ఆరంభంలో వున్న ప్రతిష్టంభన తొలగి వ్యవసాయరంగం అభివృద్ధిని సాధించింది" అని ప్రపంచం బ్యాంకి పేర్కొన్నది.

వ్యవసాయ రంగంలో 1965లో ప్రారంభించిన కొత్త పద్ధతులే ఈ విజయాలకు కారణం అని వివరించారు అధికోత్పత్తి విత్తనాలను ఎక్కువగా వాడడం దీనికి ఒక రకంగా పొయించేసిందని పేర్కొన్నారు.

పరిశ్రమలు కూడా గత రెండు మూడేళ్ళలో ప్రగతి సాధించినవని, ఎలా ఎదుళాలు అదనపు ఉత్పత్తి జరిగిందని నివేదికవల్ల తెలుస్తున్నది.

ప్రభుత్వ ప్రోత్సాహం, అధికారవిధానం వల్ల ఎగుమతులు కూడా తగిన విధంగా పెరిగాయని నివేదికలో వివరపరచారు.

మొత్తంమీద గత రెండు దశాబ్దాలలోను ఇండియా ప్రగతిని సాధించిందని పేర్కొన్నారు.

పరస్పర పారిశ్రామిక వ్యవస్థ ఏర్పడింది. వ్యవసాయాభివృద్ధికి పునాదులు వేయబడినవి. రవాణా సౌకర్యాలు పెరిగాయి. విద్యా, ఆరోగ్యరంగాలలో ప్రగతి సాధింపబడింది అని నివేదికలో వివరపరచారు.

విద్యుత్శక్తి ఉత్పత్తి అత్యధికంగా పెరిగింది. పైపులైన్ ప్రయాణీకుల సంఖ్య రెట్టింపు అయింది. విద్యావంతులు 15 శాతంనుంచి 30శాతం అయినట్లు నివేదికలో తెలిపారు.

## ప్రధాని సలహాను త్రోసిపుచ్చే అధికారం రాష్ట్రపతికి కలదట

### ఢిల్లీ గోష్ఠిలో భిన్నాభిప్రాయాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 20 — లోకసభను రద్దుచేసి, మధ్యంతరం ఎన్నికలు జరిపాలని ప్రధాని సూచిస్తే దాన్ని తిరస్కరించే హక్కు రాష్ట్రపతికి కలదా?

పార్లమెంటుకు త్వరలో ఎన్నికలు జరుగగలవని వదంతులు వ్యాపించిన నందర్భంలో ఇక్కడ జరిగిన గోష్ఠిలో ఈ విషయాన్ని గురించి ఉత్పన్నమైంది.

ఈ విషయమై రాజ్యాంగ నిపుణులు, పార్లమెంటు సభ్యులు, రాజకీయ నాయకులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారు.

కొంతమంది ఈ విషయంలో ప్రధాని సలహాను రాష్ట్రపతి తప్పక ఆమోదించవలసి వుంటుందని వాదించారు. మరి కొంతమంది ప్రధాని సూచనను త్రోసిపుచ్చడానికి రాజ్యాంగం క్రింద ఆయనకు అధికారాలు కలవని అభిప్రాయపడ్డారు.

ప్రధాని సలహాను త్రోసిపుచ్చి ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పాటుకావాలి అనే కారణాలను రాష్ట్రపతి పరిశీలించి వచ్చునని వారు పేర్కొన్నారు.

మరి రెండు సమస్యలపై కూడా విభిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారు.

పరిషత్ రద్దు చేయడానికి ముందు లోకసభ అభిప్రాయాన్ని రాష్ట్రపతి తెలుసుకోవాలా? అవసరం లేదా?

పరిషత్ రద్దు చేయాలని ప్రధాని ఒక్కరే సూచించవచ్చునా? లేక మొత్తం మంత్రివర్గం సూచించాలా?

## హిందూమహా సముద్రంలో ఉపగ్రహ కేంద్రం

### బ్రిటన్-అమెరికాల చర్యకు ఇండియా విరసన

లండన్, డిసెంబరు 20 — హిందూమహా సముద్రంలో నౌకా కమ్యూనికేషన్ల కేంద్రాన్ని నిర్మించాలని తలపెట్టిన బ్రిటన్-అమెరికాల ప్రతిపాదనను ఇండియా వ్యతిరేకించింది.

బ్రిటన్ మరి అమెరికాలు గైకొన్న నిర్ణయం పట్ల లండన్‌లో ఇండియా హైకమిషనర్ శ్రీ అప్పాదొరై నిన్న బ్రిటిష్ విదేశ వ్యవహారాల ఉపమంత్రి అంథోనీ నాయర్‌తో ఆందోళనను వ్యక్తం చేశారు.

ఆయనతో శ్రీ ఎంక్ మొన్న 30 నిమిషాలు చేసి వుంటారనుకుంటారు.

హిందూమహా సముద్రాన్ని అగ్ర రాజ్యాల ప్రాబల్యం నుంచి కాపాడాలని ఇండియా వాంఛిస్తున్నదని శ్రీ ఎంక్ చెప్పినట్టుగా దౌత్యవర్గాలు పేర్కొన్నాయి.

కన్యాకుమారి అగ్రంనుంచి సుమారు మైళ్ళ దూరంలోగల బ్రిటిష్ ప్రాంతంలో ఈ స్థావరాన్ని నెలకొల్పుతున్నారు.

మంగళవారంనాడు బ్రిటన్ ఈ విషయాన్ని ప్రకటించిందో లేదో ముందు బ్రిటిష్ ప్రభుత్వం ఇది మీరుకు తెలియజేసిందిగాని ముందు సంప్రతించలేదు.

న్యూఢిల్లీ, డిసెంబర్ 20 — లోకసభలో ఎన్. ఎన్. ఏ. సభ్యులు మహారాష్ట్రలో సింగ్ భారతికి మోటారు సైకిల్ కొనగా గాయాలు తగిలినవి. ఒక ఎముక విరిగింది.

## ఆర్థిక అసమానతల తొలగింపుకు కృషి

### దేశం శక్తిమంతంగా రూపొందడానికి అవసరమని ఢిల్లీ సభలో ప్రధాని ఉద్ఘాటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 20 —

శక్తిమంతమైన దేశంగా ఇండియాను రూపొందించడానికి సామాజిక ఆర్థిక అసమానతలను తొలగించాలని ప్రధాని శ్రీమతి ఇందిర నిన్న రాజకీయ, సాంఘిక సంస్థలకు విజ్ఞప్తి చేశారు.

వెనుకబడిన తరగతులవారు విముక్తి చెందడానికి వారి పోరాటం దాదాపు సమాజంలోని అన్ని వర్గాలు వెనుకబడిన పరిస్థితులను పారద్రోలడానికి సమైక్యం ఇక్కడికావాలని ప్రధాని విజ్ఞప్తి చేశారు.

వెనుకబడిన తరగతులకు చెందిన పార్లమెంటు సభ్యులు లేకపోవడం, వెనుకబడిన తరగతుల సభ్యుల సమావేశాన్ని నిన్న ప్రారంభిస్తూ ఆమె అలా అన్నారు.

శతాబ్దాల తరబడి న్యాయహక్కులను కోల్పోయిన వారికి న్యాయం కలిగేటట్టు చేస్తేనే దేశం పురోగమించగలదని ప్రధాని ఇందిర అన్నారు.

సమాజంలో అభ్యున్నతి సాధించిన వారితో సమానపాయిలో వుండడానికి విద్యాశిక్షణ ఉద్యోగ వసతులు కలిగించాలని ఆమె సూచించారు.

కుల మత ప్రాతిపదికపై వివాదాలతో గొంతు చించుకొని ఓటిక నోగొట్టుకొనేవన్న దేశాభ్యున్నతికి అయిష్టంకలు పాటు పడకుండా మంచివని ప్రధాని పేర్కొన్నారు.

## ముస్లిం రాజకీయ మహాసభలు

న్యూఢిల్లీ, డిసెంబరు 20 — ముస్లిం లు ప్రమోషనుల ఎరుపుకునకు ఒక పటిష్టమైన సంస్థను నెలకొల్పే ఉద్దేశంతో ఇక్కడ ప్రారంభమైన ముస్లిం రాజకీయ మహాసభలో ప్రభుత్వం పట్ల విశ్వాస రాహిత్యం వ్యక్తమైనది.

అఖిలభారత ముస్లిం యూనివర్సిటీ మాజీ వైస్ ఛ

# ఆకాశవాణి

## మంగళవారం డిసెంబర్ 22

### విజయవాడ

357.1 (840 కిలో మీ)

ఉ॥ 6.00 వందేమాతరం, ప్రసార విశేషాలు 6.10 భక్తిరంజని, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 సూక్తిముక్తావళి, 6.50 పొలంపనులు 7.00 తెలుగులో వార్తలు, 7.15 అమరవాణి, 7.30 వాద్యబృందం, 7.45 సంగీతకణిక 8.15 ఆంగ్లంలో వార్తలు, 8.30 కొలచాల కామేశ్వరరావు వయోలిన్, 11.45 ఉన్నతపాఠశాలలకు, 12.05 చిత్రతరంగిణి, 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 వనితావాణి, 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.40 ఎడిటోరియల్, 1.50 తెలుగులో వార్తలు, 5.55 స్టూడియో ప్రకటనలు, 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.15 పురాణ కాలక్షేపం, 6.25వ్యవసాయదారులకు, 6.30 కల్పలత, 7.00 తెలుగులో వార్తలు, 7.15 వందేమాతరం, 7.45 యువవాణి 8.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 భారత భారతి, 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.35 జనగణమన, ప్రసార సమాప్తి.

### హైదరాబాద్ ఎ

ఉ॥ 6.25 వందేమాతరం, 6.30 భక్తి సంగీతం, 7.00 తెలుగులో వార్తలు, 7.15 అమరవాణి, 7.40 మాతృముక్తావళి, 8.15 ఆంగ్లంలో వార్తలు, 12.05 చిత్రమీమ, 12.20 హిందీపాఠం, 12.30 కార్మికులకార్యక్రమం, 1.00 వనితావాణి 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.40 చిత్రమీమ, 1.50 తెలుగులో వార్తలు, 5.55 ప్రసార విశేషాలు, 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.25 వ్యవసాయదారులకు, 6.30 గ్రామస్థుల రేడియో గోష్ఠి, 7.00 తెలుగులో వార్తలు, 7.15 వ్యవసాయం, 7.30 సంగీతోత్సవం, 8.30 మీరుకోరిన పాటలు, 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 విజయవాడవలె 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.35 వాతావరణ మీనమ, ప్రసార సమాప్తి.

### హైదరాబాదు బి

ఉ॥ 6.00 వందేమాతరం, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 అయోల్, 2.10 ఉర్దూలో వార్తలు, 5.30 యువభారతి, 9.00 చిత్రవలే నే, 10.35 జన గణ మన ప్రసారసమాప్తి.

### మద్రాసు ఎ

ఉ॥ 6.00వందేమాతరం, మంగళగానం, 6.30 నేటి కార్యక్రమం వివరణ, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 సంగీతామృతం, 8.45 చిత్రగానం, 10.30 పాటలు, 1.30 చిత్రగానం, 1.40 వాద్య గోష్ఠి, 6.15 సంగీతోత్సవం, 7.30 వ్యవసాయదారులకు, 8.00 పుస్తక పరీక్ష, 9.00 ఆంగ్లంలో వార్తలు, 12.00 జనగణ మన, ప్రసార సమాప్తి.

### మద్రాస్—బి

ఉ॥ 6.55 వందేమాతరం, మంగళధ్వని, 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీతమంజరి, 7.30 మద్రాస్ ఎవలె, 8.15 ఆంగ్లంలో వార్తలు, మ॥ 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.40 మద్రాస్ ఎ వలె, 1.50 తెలుగులో వార్తలు, సా॥ 6.00 ఆంగ్లంలో వార్తలు, 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీతోత్సవం, 9.00 ఆంగ్లంలో వార్తలు, 10.35 జన గణ మన, ప్రసార సమాప్తి.

## పిఠాపురం సమితి గ్రామంలో బైస్తల కాలనీ

### శ్రీ ఎన్. భగవాన్‌దాస్‌చే శంకుస్థాపన

కాకినాడ డిసెంబర్ 20— పిఠాపురం మండలాభివృద్ధి సమితి చండూరు ఉప్పాడ మండలాభివృద్ధి సమితులకు సంబంధించిన 170 బైస్తకుటుంబాలకు గృహనిర్మాణ కల్పించడానికి నిర్దేశించిన ఇళ్ళకాలనీ నిర్మాణం త్వరలో పూర్తి కావడానికి తోడ్పడిన అధికార అనధికార సిబ్బందిని అభినందిస్తూ ఈ కాలనీ కూడ త్వరగా పూర్తిఅయేలాగు చూడవలసిందని కోరారు.

పల్లపేట మెట్టపేట కాలనీలలో నివసించే బాధితుల కోసం నెలకొల్పి ఎలిమెంటరీ స్కూలుకు భవనం నిర్మించడానికి పథకానికి ప్రణాళికలు 10వేల రూపాయల మేరకు విరాళాలు ప్రకటించారు.

సహకార శాఖ శ్రీ ఎల్. మాలకొండయ్య తమకు జిల్లా ఎరువుల కార్యదర్శి శ్రీ వెంకట్రావు జిల్లా ఎరువుల ఉద్యోగులు తరఫున సమర్పించిన రెండు లక్షల రూపాయల చెక్కును ముఖ్య అతిథి శ్రీ భగవాన్‌దాస్‌కు బహూకరిస్తూ ఈ మొత్తాన్ని చిన్న మొత్తాలు పొదుపు ఎకౌంటు జిల్లాపరిషత్ ఉద్యోగం పెట్టబడిగా పరిణమించవలసిందని కోరారు.

కాకినాడ నివాసులు శ్రీ చెరుకుపల్లి వెంకటకృష్ణం జిల్లా కలెక్టరు శ్రీ ఎల్. శ్రీ మాలకొండయ్య ప్రజలకు చేస్తున్న సేవలను ప్రశంసించారు తర్వాత శ్రీ ఎన్. భగవాన్‌దాస్ మాటాడుతూ తూర్పుగోదావరి జిల్లా కలెక్టరు శ్రీ ఎల్ మాలకొండయ్య కాకినాడ లయన్స్ క్లబ్బు సభ్యులు తమకు పిల్ల పిస్టళ్ళకు లైసెన్సు పొందడానికి చేస్తున్న సహాయాన్ని ప్రస్తావించి వారికి అభినందించారు.

పిఠాపురం మండలాభివృద్ధి సమితి అధ్యక్షులు శ్రీ ఎం. వ్యాసనారాయణమూర్తి ఎండిని సమర్పణ చేశారు

## ఈ ఆంధ్రదేశంలో లారీ ప్రమాదం

### బాలుని దుర్మరణం

కాళహస్తి డిసెంబరు 20 చిత్తూరు జిల్లా కాళహస్తి తాలూకా ఈరిందూడు గ్రామంలో రాయచోటినుంచి ఆ గ్రామానికి వచ్చిన లారీ ఎరువులను తీసుకొని ఇందికి వస్తున్న ఎక్కడ సారి నిరసకరిక మొదలి అనే బాలునికి ఢీకొనగా అతను అక్కడికక్కడే మరణించాడు

ప్రయాణపు వర్గారీ కారును తాలూకా పోలీసు ఎస్.ఐ. వెంకటరెడ్డి అరెస్టుచేసి స్థానిక మునుకాపు మేజస్ట్రేటు కోర్టులో అభియోగం దాఖలు చేసారు

### దొంగకు శిక్ష

కాళహస్తి డిసెంబరు 20 — చిత్తూరు జిల్లా చిందిన వాతావరణంలో తిరిగి గుడి దొంగిలించిన ఖైదీను తీసుకొని వెళుతుండగా ఎల్లమాల పోలీసు స్టేషను పరిధి స్టేషను ఎక్కడికి అతిక్రమించి పారిపోవడ మేజస్ట్రేటు కోర్టులో అభియోగం దాఖలు చేయగా న్యాయాధికారి మహమ్మద్ ఖాళీ మాదాపూర్ కోర్టుగా విధించింది అయిదు నెలల శిక్షకు విధించి అప్పీలు చేసింది

ప్రాసిక్యూషన్ తరపున అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ నారాయణరెడ్డి వాదించారు.

## రాజకీయాలలో విద్యార్థుల జోక్యం

### తప్పుకాదని కడప సభలో వివరణ

కడప డిసెంబరు 20 — జిల్లా జాతీయ విద్యార్థి కాంగ్రెసు సభ్యుల సమావేశం విద్యార్థి కాంగ్రెసు వైస్ ప్రెసిడెంట్ శ్రీ సంజీవరెడ్డి అధ్యక్షతన ఇటీవల జరిగినది.

సమావేశంలో ఆంధ్ర యూత్ కాంగ్రెసు అప్పనైజింగ్ సెక్రటరీ శ్రీ ఎ. వి. కృష్ణారావు విద్యార్థి కాంగ్రెసు అవశ్యకతను వివరిస్తూ విద్యార్థులు రాజకీయాలలో పాల్గొనడం తప్పుకాదనీ, రాజకీయాలకు దూరంగా వుండమనడం స్వాతంత్ర్యంతరువాత కూడ వేసినదని. రాజకీయాలు పెరిగినవారే తప్పుడుగుడులు వేసే నాయకులను సత్యమైన మార్గంలో పెడగలరని అభిప్రాయపడ్డారు.

శ్రీ సంజీవరెడ్డి మాటాడుతూ ఓటింగ్ వయస్సు ఎరిమితిని 21 నుంచి 18కి తగ్గించవలెనని వ్యక్తంగా ప్రతిపాదించిన యువకుల సంక్షేమమండలులను కేంద్ర రాష్ట్ర స్థాయిలలో స్థాపించి ఆర్థిక సహాయం చేయవలెనని, నిరుద్యోగులైన యువకులకు ఉద్యోగ కల్పనమే బృహత్ పథకాన్ని రూపొందించవలెనని అన్నారు

సర్వశ్రీ సి. హనుమంతరెడ్డి వి. వరసింహులు సి. ఆర్. కృష్ణమోహన్, అంబవరం రామకృష్ణారెడ్డి, విద్యార్థులరాజకీయాలు గురించి సమగ్రంగా తెలుసుకొనడం ఎంతైనా అవసరమని వక్కాణించారు

జిల్లా యువజన కాంగ్రెసు సహాయ కార్యదర్శి శ్రీ డి. పాల్సన్ వందన సమర్పణతో సమావేశం ముగిసినది

## యువజన కాంగ్రెసు

కడప డిసెంబరు 20 ఇటీవల ఇక్కడ జరిగిన కడపజిల్లా జాతీయ యువజన కాంగ్రెసు సభ్యుల సమావేశానికి రాష్ట్ర జాతీయ యువజన కాంగ్రెసు అప్పనైజింగ్ సెక్రటరీ శ్రీ ఎ. వి. కృష్ణారావు అధ్యక్షత వహించి యువకుల కర్తవ్యం గురించి ప్రసంగించారు

శ్రీ డి. నారాయణరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెసు సంస్థ మంచి కొంతమంది కొంగిలబడిపోరేకాని వర్గంలో దీక్షకలదని, సంస్థా కాంగ్రెసు ఒక్కటే జాతీయ కాంగ్రెసు అని తెలిపారు

ఉద్యమం తాలూకా యువజన కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్. సి. మునిరెడ్డి శ్రీ ఎల్ మల్లేశ్వరరెడ్డి ఉద్యమం తాలూకాకు మెప్పు ప్రాంతంగా ప్రకటి చేసినట్లు తెలిపారు.

సభలో శ్రీ జి. రామలింగారెడ్డి శ్రీ కె. వి. కదరుద్దీ కూడా ప్రసంగించిన పిదప జిల్లా యువజన కాంగ్రెసు కన్వీనరు శ్రీ అంబవరం రామకృష్ణారెడ్డి వందన సమర్పణతో సమావేశం ఉత్సాహవంతంగా ముగిసినది

### నెల్లూరు పాలిటెక్నిక్ ఇంజనీరింగ్ విద్యార్థుల సంఘం

నెల్లూరు డిసెంబరు 20— స్థానిక పాలిటెక్నిక్ పంపు ఇంజనీరింగ్ విద్యార్థుల సంఘ ప్రారంభోత్సవ ఈ నెల 13వ తేదీన జరిగింది.

ఈ సందర్భంలో ఎన్నికైన సభకు జిల్లా నెల్లూరు జిల్లా కె. సి. సంజీవయ్య అధ్యక్షత వహించారు సభలో ఆ. ఎల్. రెడ్డి ప్రసంగించారు తొలుత కాలేజి ప్రిన్సిపాలి అతిథుల స్వాగతం చేసి కళాశాల వార్షిక నివేదికను తెలిపారు

అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు జరిగినవి విద్యార్థి సంఘ కార్యదర్శి వందన సమర్పణ చేశారు

### అనకాపల్లి కోపరేటివ్ అర్బన్ బ్యాంకు ఎన్నికలు

అనకాపల్లి డిసెంబరు 20— అనకాపల్లి కోపరేటివ్ అర్బన్ బ్యాంకు కొత్త డైరెక్టర్లుగా ఈ క్రిందివారు ఎన్నికయ్యారు

అధ్యక్షులు శ్రీ గాంధీనీలాద్రిరావు ఉపాధ్యక్షులు శ్రీ బయన వెంకటరమణ. డైరెక్టర్లు సర్వశ్రీ పినకోట సూర్యనారాయణమూర్తి దేవరి తన్నరాజు. ఎస్. హరిగోవిందు పోలాకి యూజల సత్యనారాయణ ఎస్. వెంకటనాయుడు

మండవల్లి బ్లాకు చింతపాడులో వడియరాజుల కాలనీకి గుడివాడ రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ ఎన్. వి. హెచ్. శాస్త్రి శంకుస్థాపన చేసుండగా, చూస్తున్నవారు కృష్ణాజిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు

## దేశంలో వస్తున్న మార్పుల గుర్తింపు

### రాజమండ్రిలో యువజనులకు కల్నల్ రాజు జడ్జీ

("ఆంధ్రజ్యోతి విలేకరి)

రాజమండ్రి డిసెంబరు 20 — 'నేడు దేశంలో ఎక్కడ స్వాతంత్ర్యానికి ప్రమాదం ఏర్పడినా, ఎన్నో త్యాగాలుచేసి పెరుగు అప్పుడు ఇచ్చిన స్వాతంత్ర్యానికి భంగం కలిగిందనడానికి దుష్ట శక్తులు ఎదిరిస్తున్నాయి యువకులు విద్యార్థులు కేవలం తమ విద్యావిషయాలపై పోకా దేశంలో వస్తున్న మార్పులను గమనించి, మన దక్కిన స్వాతంత్ర్యాన్ని, ఎక్కడా స్వామ్యాన్ని కాపాడడానికి ముందంజ వేయాలి అని మెప్పు ఇక్కడి మునిసిపల్ కౌన్సిల్ హాలులో జరిగిన రొటరీక్లబ్బు సమావేశంలో వాళ్ళ మెంబర్లకు సంస్థా కాంగ్రెసు డివ్యూటీ లిడరు డా॥ కల్నల్ డి. ఎస్. రాజు జడ్జీ చేశారు.

శ్రీ తమ్మనేని విశ్వనాథరావు తొలుత స్వాగతం పలికారు శ్రీ పి. కె. పాలీ నెల్సన్, శ్రీ జాగారపు ఆదిశేషగిరిరావు కూడా సభలో మాటాడారు. కార్యదర్శి శ్రీ ఎస్. సత్యనారాయణ వందన సమర్పణం చేశారు.

### రోటరీ క్లబ్బు

రాజమండ్రి డిసెంబరు 20— జాతీయ రైల్వే ఎంప్లాయీస్ యూనియన్ సభలో సంఘం సభ్యులు శ్రీ మంగళ కనకారావు మొన్న ఇక్కడి రోటరీ క్లబ్బులో "రైల్వేలు — పారిశ్రామిక అనే విషయం గురించి మాటాడారు

సభకు క్లబ్బు ప్రెసిడెంటు శ్రీ వి. ఎ. ఆర్. మోహనరావు అధ్యక్షత వహించారు శ్రీ అద్దేపల్లి నాగేశ్వరరావు వందన సమర్పణం చేశారు

### యువజన సమితి

రాజమండ్రి డిసెంబరు 20— జాతీయ రైల్వే ఎంప్లాయీస్ సభలో సంఘం సభ్యులు శ్రీ మంగళ కనకారావు మొన్న సాయంత్రం ఆంధ్రకేసరి యువజన సమితి సభలో ఉపన్యసించారు. సభకు సమితి ప్రెసిడెంటు శ్రీ ఎం. ఎస్ బార్జి అధ్యక్షత వహించారు

శ్రీ కనకారావును డివిజనల్ రైల్వే యూనియన్ కనీ సలేజన్ కమిటీ సభ్యులు శ్రీ గంధం నీలకాంతంజనియులు పరిచయంచేశారు శ్రీ సామ్యవాదం రామారావు శ్రీ జగ్గా పాండ్యశాస్త్రికూడా సభలో మాట్లాడారు.

### సన్మానం

రాజమండ్రి డిసెంబరు 20— కడపలో సంవత్సరం వి. కాం. పరీక్షలో ఆంధ్ర విశ్వ విద్యాలయం మొత్తంమీద ఉత్తమ శ్రేణిలో ఉత్తీర్ణుడయిన శ్రీ కొమ్మకంటి సత్యనారాయణను ఇటీవల ఇక్కడి ప్రభుత్వ కాలేజీలో వి. హ్యూమనిటీస్ అసోసియేషన్ వారు సన్మానం చేశారు

అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ వి. రాజేశ్వరరావు ప్రారంభం పలికారు.

సభకు కాలేజి ప్రిన్సిపాల్ మేజర్ నదీముల్లా అధ్యక్షత వహించారు

ముఖ్య అతిథిగా విచ్చేసిన పాలకొల్లు లో వి ప్రభుత్వం కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ బి. శివశంకరనారాయణ శ్రీ సత్యనారాయణను అభినందించారు.

శ్రీ కె. రవీంద్రనాథ్ కూడా ప్రసంగించిన పిదప కార్యదర్శి శ్రీ బి. నాగేశ్వరరావు వందన సమర్పణం చేశారు.

### ఫొటోల ప్రదర్శన

రాజమండ్రి, డిసెంబరు 20— ఆంధ్ర ప్రదేశ్ ఫోటోగ్రాఫర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యాన మొన్న స్థానిక ఎస్. జి. టి. హాలులో అలిండియా వేడర్ ఫొటోగ్రఫీ సెలూన్ అలిండియా విక్టోరియల్ సెలూన్ నిగ్జిబిషన్‌లను నిర్వహించారు. ఈ కింది వారికి ప్లాక్‌లను బహూకరించారు.

కె. జి. మహేశ్వరి (బొంబాయి వేడర్ ఫొటో), ఇ. హనుమంతరావు (బెంగుళూరు డాట్ ఫొటో), కె. నటరాజన్ (మద్రాసు ఇండియన్ గ్లేజ్‌కోల్), కె.కె.కుమార్ పింటు (హైదరాబాద్ లాస్ట్ సఫారి), ఎల్. మూల కొండయ్య కాకినాడ ఫొటోగ్రేస్), కె. జి. మహేశ్వరి బొంబాయి సుమంత్‌శ్రీ జె. వి. పింటు (హైదరాబాద్ నేమూనాపేట్),

## ఖమ్మం ఏజన్సీ డివిజనులో దొంగసారాయ్యాపారం

### విచ్చలవిడిగా జరుగుతున్నదట

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

భద్రాచలం, డిసెంబరు 20 — ఏజెన్సీ ప్రాంతాలలో మద్యనిషేధాన్ని రద్దుచేసి నారా కల్లు దుకాణాలు నెలకొల్పిన తరువాత, మద్యపానానికి ముందు ఉన్న దొంగ సారా దుకాణాలకంటే ఇప్పుడు దొంగ సారా కల్లు దుకాణాలు ఎక్కువయాయని, దొంగ కల్లుగీతకూడా విపరీతంగా పెరిగిపోయినవని తెలుస్తున్నది

ఈ ప్రాంతాలలో కల్లు, సారా దుకాణాలు ఏర్పడినందువల్ల ఇక్కడి గిరిజనుల ఆర్థిక పరిస్థితికి గట్టిదెబ్బ తగిలినట్లు కనిపించుచున్నది.

ఈ సబ్ డివిజనులో పాఖమంచి అనేక వందల దొంగ సారా, కల్లు దుకాణాలు తుక్కుగుడుగులుగా తయారైనట్లు తెలుస్తున్నది. వీటివల్ల వీటిని అదుపులో పెట్టేందుకు పాటదారులు అనేక ఇబ్బందులకు గురవుతున్నట్లు పత్రికావిలేకరి దాంకి సంబంధించిన అధికారులు తెలియచేస్తున్నట్లు కంట్రాక్టరు అంటున్నారు.

అయితే కంట్రాక్టుదారులే మద్య నిషేధ పరిస్థితి రాష్ట్రంలో కూడా కంటా కల్లుగా వుండి ఎక్కడివంటి అనేక వేల గేలనుల సారాను రిటైలా చేస్తున్నట్లు. ఈ దొంగసారా ఒకరినుండి మరొకరికి ఎరిమిగా ప్రాంతాలలో దొంగతనంగా అమ్మబడుతూ జరుగుతున్నట్లు, ఈ సందర్భంగా కంట్రాక్టర్లు కలవడం కూడా జరుగుతున్నట్లు కంట్రాక్టులలో కొందరు కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు.

ప్రభుత్వం ఇంతవరకు ఎట్టి చర్యలు పేట లేదని దానివల్ల అనేక అనర్థాలకు దారితీయవచ్చు నని తెలుస్తున్నది

## ఒంగోలులో లారీ కార్మికుల సమ్మె

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఒంగోలు డిసెంబరు 20 — మొన్నటి నుంచి లారీయజమాన్లు, వర్కర్లు బోగు వ్యాపారస్తులు, కూలీల మధ్య వేతనాలపై సమ్మె చేస్తున్నారు

జిల్లా కలెక్టరు తదితర అధికారులను వారు మొన్న కలసి మెమొరాండాన్ని సమర్పించారు

పట్టణంలో సుమారు రెండు వందల మంది కార్మికులు ఊరేగింపు జరిపారు.

## ఒంగోలులో పొట్టి శ్రీరాముల వర్ధంతి

ఒంగోలు డిసెంబరు 20 — ఇటీవల సాయికుటీర్ సమితి కార్యాలయంలో శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా సమితి నిర్వహించిన రెండు నిమిషాలు మౌనం పాటించారు

జిల్లా డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ వి. కోటేశ్వరరావు బాక్ టికి రిలేషన్స్ అధికారి శ్రీ కె. రామకృష్ణారావు మాట్లాడారు

## శ్రీ తిరుమలరావు మృతికి పిఠాపురంలో సంతాపం

పిఠాపురం డిసెంబరు 20 — స్థానిక మునిసిపల్ కౌన్సిలు చైర్మన్ శ్రీ డి. వి. కె. సూర్యారావు అధ్యక్షతన సమావేశమై శ్రీ మొలంకంటి తిరుమలరావు మరణానికి తీవ్రమైన సంతాపాన్ని వెలిబుచ్చుతూ తీర్మానాన్ని ఆమోదించి వారి కుటుంబానికి సానుభూతి తెలియచేశారు

ఈ తీర్మానాన్ని కౌన్సిలరు శ్రీ తిలారి శంకరప్రసాద్ ప్రతిపాదించి శ్రీ తిరుమలరావు సేవలను కొనియాడారు

## మలయాళ సద్గురు సేవా సమాజం

### తిరుపతిలో స్థాపన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాళహస్తి, డిసెంబరు 20 — "శ్రీ మలయాళ స్వామి జీవితం గీతకు భాష్యం వంటిది కేరళలో జన్మించిన ఆయన ఆంధ్రులకు తన సర్వస్వాన్ని అర్పించి ఆధ్యాత్మిక జ్ఞానాన్ని ఎంచిపెట్టాడు" అని ఇటీవల తిరుపతిలో గీతాయోగి సందర్భంగా జరిగిన మలయాళ సద్గురు సేవాసమాజ ప్రారంభోత్సవం సభలో పలువురు పెద్దలు పేర్కొన్నారు

సమావేశానికి ఆధ్యాత్మికమ పీఠాధిపతి పరమహంస పరివ్రాజకాచార్య శ్రీ విమలానందస్వామి అధ్యక్షత వహించారు. శ్రీ బ్రహ్మచారి గోపాల్ స్వాగతం పలికారు. త్యాగరాజ వెలిగించడితో శ్రీ విమలానందస్వామి శ్రీ మలయాళ సద్గురు సేవా సమాజానికి ప్రారంభోత్సవం చేశారు పలువురు మఠాధిపతులు సుంచి వచ్చిన ఋషిసందేశాలను శ్రీ సముద్రాల లక్ష్మణయ్య చదివారు

శ్రీ విమలానందస్వామి అధ్యక్షోపన్యాసం చేస్తూ "శ్రీ మలయాళ స్వామి గీతను ఆంధ్రదేశంలో మారుమూలలకు కూడా వ్యాప్తం చేశారు. ఆయన జీవితం గీతకు భాష్యప్రాయమని శ్రీ శివానందస్వామి చెప్పినమాట అక్షరాలా నిజం భక్తి, జ్ఞాన, కర్మయోగాలకు సమన్వయాన్ని నాలుగు దశాబ్దాలుగా ఆంధ్రదేశానికి అనల్పమైన ఆధ్యాత్మిక సేవచేసిన మహనీయుని ఏర తిరుపతిలో సమాజాన్ని స్థాపించడం శుభారంభం" అన్నారు.

శ్రీ అనంతకృష్ణమనం అయ్యంగారు ఉపన్యసిస్తూ "శ్రీ మలయాళ స్వామిలో జ్ఞానసిద్ధి నాలు రెండూ వుండేవి అన్నారు

శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ ప్రాచ్య పరిశోధక సంస్థ డైరక్టరు శ్రీ కె. చెన్నారెడ్డి కూడా ఉపన్యసించారు.

యూనివర్సిటీ కళాశాల రీడరు శ్రీ కమలనాథన్, న్యాయవాది పరిషత్తు అధ్యక్షుడు శ్రీ కె. రామచంద్రరెడ్డి జిల్లా మున్సిఫు శ్రీ నారాయణరెడ్డి ఎస్.పాడ్ కూడా సభలో మాటాడిన పిదప భారతీయ భక్తి ప్రచార సమాజ స్థాపకులు శ్రీ కృష్ణానందస్వామి వాణకీర్తనం చేశారు. పురి ప్రముఖులు శ్రీ శంకర్‌లాల్ వందన సమర్పణం చేశారు

## నిడదవోలు లయన్స్ క్లబ్బు

నిడదవోలు, డిసెంబరు 20— ఇటీవల ఇక్కడి ఎం. ఎస్. టౌన్ హాలులో విడిదవోలు లయన్స్ క్లబ్బు సమావేశం కన్వీనరు ప్రెసిడెంటు శ్రీ కొత్తపల్లి రామారావు అధ్యక్షతన జరిగినది సభలో జిల్లాకలెక్టరు శ్రీ కె. పుట్టస్వామి మాటాడారు

తొలుత చైర్మన్ శ్రీ ఇ. సత్యనారాయణ ప్రత్యేక బులెటిన్ ఆవిష్కరించారు. లయన్ గోయింకా కొత్త సభ్యులచేత ప్రమాణ స్వీకారం చేయించారు

1969 70లో వైద్య సేవ చేయడంలో లయన్స్ జిల్లాలో ప్రథమంగా వచ్చిన డాక్టరు రాజారావుకు గోయింకా ట్రోఫీని శ్రీ గోయింకా బహూకరించారు

శ్రీ చల్లూరి వెంకటలింగ దేవర వందన సమర్పణం చేశారు

విడదవోలు లయన్స్ క్లబ్బు తరపున శ్రీ ఆం. అమ్మిరాజు నిర్మించిన విశ్రాంతి భవనానికి శ్రీ అద్దంకి సత్యనారాయణ ప్రారంభోత్సవం చేశారు. గణపతి అయిల్ కంపెనీ తరపున శ్రీ ఎం సత్యనారాయణ రెడ్డి కట్టిన విశ్రాంతి భవనానికి జిల్లా కలెక్టరు శ్రీ కె. ఉమాపతి ప్రారంభోత్సవం చేశారు

విడదవోలు ఉన్నత పాఠశాలలో గత సంవత్సరం ప్రతిభావంతులు నిర్వహించిన పరీక్షలలో అత్యధిక మార్కులు తెచ్చుకుని ఉత్తీర్ణులయిన ఇద్దరు విద్యార్థులకు పదవ తరగతిలో మురారి శ్రీ ఎం భాగ్యలక్ష్మికి ఎక్కువ పాయింట్ షీల్డ్ హనుమతీబాయికు బహుమతి సభలో లయన్స్ క్లబ్బువారి అధ్యక్షుడు జిల్లా కలెక్టరు శ్రీ కె. ఉమాపతి బంగారు ఎంకాలను బహూకరించారు

## శ్రీ బండారు తమ్మయ్య కాలధర్మం

### ప్రసిద్ధ సాహిత్య విమర్శకులు

("ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

కాకినాడ డిసెంబరు 20— "విమర్శ కాగ్రేసర శ్రీ బండారు తమ్మయ్య 15వ తేదీన ఇక్కడి నారిపేటలో తమ అల్లుని గృహంలో కాలధర్మం చేశారు.

శ్రీ తమ్మయ్యను అయిదుగురు కుమారులు ఇద్దరు కుమార్తెలు వున్నారు అనారోగ్యమయినప్పుడు 70 సంవత్సరాలు.

శ్రీ బండారు తమ్మయ్య సుప్రసిద్ధులయిన సాహిత్య విమర్శకులు అనేక గ్రంథాలు వెలిగించారు, విమర్శనా వ్రాశారు.

ఎనిమిది సంవత్సరములనుంచి కాకినాడ ఆంధ్ర సాహిత్య పరిషత్తుకు అనారోగ్యుడుగా వున్నారు.

## చెర్లోపల్లివద్ద లారీలపై దొమ్మి

### కొందరు దుండగుల అరెస్టు

కందుకూరు, డిసెంబరు 20— ఒంగోలు జిల్లా కందుకూరుకు సుమారు మూడు మైళ్ళదూరం చెర్లోపాలెం వద్ద 15వ తేదీ రాత్రి ఎదిగిందరుకు కందుకూరు వైపు వస్తున్న ఒక కరెంటు డిపార్టుమెంటువారి లారీని, మరొక ప్రయివేటు లారీని కొందరు దుండగులు అటకాయించి లారీలలోని వారిని పట్టుకొని హింసించారు.

కందుకూరు పోలీసువారికి ఈ విషయం తెలియగా, కొత్తగా ప్రయివింగకు వచ్చివున్న సబ్‌ఇన్స్పెక్టర్ తమ బలంతో వెంటనే వెళ్ళి కొందరుని దుండగులను అరెస్టుచేశారు

ఇంకా కొంతమంది దుండగులు పరారీలో వున్నారు

పోలీసువారు వారికోసరకు గాలిస్తున్నారు.

చెర్లోపాలెంవద్ద ఈ విధంగా దొమ్మీలు జరగడం ఇది మొదటివారి కాదు ఇదివరకు ఎన్నోసార్లు జరిగాయి

## భీమునిపట్నంలో గీతాజయంతి

భీమునిపట్నం, డిసెంబరు 20 — విశాఖ జిల్లా భీమునిపట్నంలో భగవద్గీతా జయంత్యుత్సవాలు జరుగుతున్నాయి. రెండవ రోజు వాణి 'పార్థసారథి' చిత్రకళా కార్యాలయం ఆవరణంలో జరిగాయి. శ్రీ యోగానందస్వామి స్వాగతం పలికారు. శ్రీ కోటా అప్పల నరసయ్య అధ్యక్షత వహించారు. త్రిదండి శ్రీరామ రామానుజయ్యకు "పార్థసారథి గీతా జాతీయ పక్షి చిత్రపటం ఆవిష్కరించారు

అఖిలాంధ్ర పాండు పరిషత్తు కోశాధికారి మాకాజీ శ్రీ త్యాగీశానంద శ్రీకృష్ణతత్వం పరుంచి అఖిలాంధ్రపాండు పరిషత్తు మాజీ అధ్యక్షులు స్వామి అమలిశానంద గీతా ప్రచార మండలి కృషి గురించి వివరించారు.

ఎండిత శ్రీరామశాస్త్రి, మాన్ అరవిల్లి లక్ష్మణాదాచార్యుడు, అఖిలాంధ్రవేదస్వామి లక్ష్మీ శ్రీ చంతాపల్లి కార్తవీర్యస్వామి సభలో ఉపన్యసించారు.

### కెమికల్ ఇంజనీరింగ్‌లో ఎం. టెక్ డిగ్రీ

వాల్తేరు డిసెంబరు 20— గత ఫిబ్రవరి నెలలో జరిగిన టెక్నాలజీ ప్రాక్టికల్ పరీక్షలకు ఉత్తీర్ణులైన రిజిస్టరు నెంబరు 6వ చెందిన అభ్యర్థి రిసిస్టు ఆంధ్ర యూనివర్సిటీ అమోదంతో అతను కెమికల్ ఇంజనీరింగులో ప్రథమ శ్రేణిలో కృతార్థులైనట్టువారిగుర్తించి అతనికి సర్టిఫికేట్‌లో ఎం టెక్ డిగ్రీ యివ్వడానికి నిశ్చయించినట్లు యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఒక ప్రకటన చేశారు

## మంగళవారం డిసెంబర్ 22

### విజయవాడ

357.1 (840 కిలో మీ)

ఉ॥ 6.00 వందేమాతరం, ప్రసార విశేషాలు 6.10 భక్తిరంజని, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 సూక్తిముక్తావళి, 6.50 పొలంపనులు 7.00 తెలుగులో వార్తలు, 7.15 అమరవాణి, 7.30 వాద్యబృందం, 7.45 సంగీతకణిక 8.15 ఆంగ్లంలో వార్తలు, 8.30 కొలచాల రామకృష్ణయ్య వయోలిన్, 11.45 ఉన్నతపాఠశాలలకు, 12.05 చిత్రతరంగిణి, 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 వనితావాణి, 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.40 ఎడిటోరియల్, 1.50 తెలుగులో వార్తలు, 5.55 స్టూడియో ప్రకటనలు, 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.15 పురాణ కాలక్షేపం, 6.25వ్యవసాయదారులకు, 6.30 కల్పలత, 7.00 తెలుగులో వార్తలు, 7.15 వందేమాతరం, 7.45 యువభారతి 8.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 భారత భారతి, 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.35 జనగణమన, ప్రసార సమాప్తి.

### హైదరాబాద్ ఎ

ఉ॥ 6.25 వందేమాతరం, 6.30 భక్తి సంగీతం, 7.00 తెలుగులో వార్తలు, 7.15 అమరవాణి, 7.40 మాతృముక్తావళి, 8.15 ఆంగ్లంలో వార్తలు, 12.05 చిత్రమీమ, 12.20 హిందీపాఠం, 12.30 కార్మికులకార్యక్రమం, 1.00 వనితావాణి 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.40 చిత్రమీమ, 1.50 తెలుగులో వార్తలు, 5.55 ప్రసార విశేషాలు, 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.25 వ్యవసాయదారులకు, 6.30 గ్రామస్థుల రేడియో గోష్ఠి, 7.00 తెలుగులో వార్తలు, 7.15 వ్యవసాయం, 7.30 సంగీతోత్సవం, 8.30 మీరుకోరిన పాటలు, 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 విజయవాడవలె 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.35 వాతావరణ మీనమ, ప్రసార సమా

ఆసియా క్రీడోత్సవాలు

# ఫుట్‌బాల్‌లో ఇండియాకు కాంస్య పతకం కైవసం

## 1-0 స్కోరుతో జపాన్‌పై విజయం

బ్యాంకాక్, డిసెంబర్ 20—

ఇక్కడ జరుగుతున్న ఆసియా ఆటలపోటీలలో ఫుట్‌బాల్‌లో ఇండియా కాంస్య పతకాన్ని సాధించింది.

1966 లో కాంస్య పతకాన్ని సాధించిన జపాన్‌పై నిన్న ఇండియా 1.0 స్కోరుతో విజయం సాధించి ఆ పతకాన్ని ఇప్పుడు గెలుచుకొన్నది.

ఇండియా ఒక్క గోలు చేయగా జపాన్ ఆ ఒక్క గోలు కూడా చేయలేకపోయింది.

ఆట ప్రారంభమైన 38 వ నిమిషంలో కానకియు ఇటుల ని ఇన్‌సైడ్ లెఫ్ట్ మిడ్ తన్నగా గోలు చేశాడు.

జపాన్ ఆటగాళ్ళు మొన్నటికన్న నిన్న ఇండియాతో ఆడిన ఆటలో చాలా పరుగెత్తలేకపోయినట్లుగా కనిపించింది.

### జపాన్‌కు కూడా కాంస్య పతకం

మలేసియాపై జపాన్ హాకీలో కాంస్య పతకాన్ని సాధించింది.

ఇలా కాంస్య పతకాన్ని సాధించడం జపాన్‌కు ఇది రెండవసారి.

### ఇండియాకు ఆరవ స్థానం

ఆసియా బాస్కెట్‌బాల్ పోటీలో ఇండియా శ్రీలంక పై ఓడిపోవటంతో ఆరవ స్థానాన్ని పొందింది.

ఇండియా 50 పాయింట్లు తెచ్చుకోగా, శ్రీలంక ఆట 78 పాయింట్లు తెచ్చుకొన్నది

## ఒంగోలు జిల్లా ఆటల పోటీలు

ఒంగోలు, డిసెంబరు 20.-రెండురోజుల పాటు ఒంగోలు జిల్లా స్థాయి ఆటలపోటీలు బ్యాటి చేస్తున్నారు.

ఇక్కడి ఎ. వి. ఎం. జూనియర్ కాలేజి ఆవరణంలో జరిగాయి.

కందుకూరు, మార్కాపురం, ఒంగోలు డివిజన్లు పాల్గొన్నాయి.

బహుమతిప్రదానోత్సవంలకు ఒంగోలు జిల్లా సరిపత్తువెంకయ్య శ్రీ డి. వి. రమణా రెడ్డి అధ్యక్షత వహించారు.

శ్రీ ఎం. రాధాకృష్ణరావు కార్యదర్శి వివేదికమర్పించారు. పోలీసు మావరిం పెంచిందుకు శ్రీ ఎం. రాధాకృష్ణమూర్తి విజేతలకు బహుమతులను పంచారు.

## ఇరానీ క్రికెట్ ట్రోఫీ పోటీ

### బొంబాయిచే రెండు వికెట్లకు 302 పరుగులు

కలకత్తా డిసెంబర్ 20— ఈడెన్ గార్డెన్స్‌లో ఇక్కడ జరుగుతున్న ఇరానీ ట్రోఫీ క్రికెట్‌లో బొంబాయి జట్టు ఇండియా రెస్ట్ జట్టుపై నిన్న ఆట ముగిసేసరికి రెండు వికెట్ల నష్టానికి 302 పరుగులు చేసింది.

రెండవ వికెట్ భాగస్వామి వాడేకర్, మన్‌కడ్ కలసి 210 పరుగులు చేసి రికార్డు సృష్టించారు.

ఇందులో మన్‌కడ్ 113 పరుగులు చేశాడు; వాడేకర్ 135 పరుగులకు ఇంకా ఆడుతున్నాడు.

పాయింట్ ఫోర్ ప్రణాళిక విభాగం క్రింద లెఫ్టినెంట్ జనరల్ హర్షప్రసాద్ స్థానే సైనిక వ్యవహార కార్యాలయంలో అడ్జుటెంట్ — జనరల్‌గా నియమించబడిన లెఫ్టినెంట్ జనరల్ హెచ్. కె. సి. బాల్

## విజయవాడలో సిటీబస్సు ప్రమాదం : బాలుని దుర్మరణం

("ఆంధ్రజ్యోతి" వార్తలు)

విజయవాడ, డిసెంబర్ 20- ముత్యాలంపాడుకు చెందిన పాల వెంకటేశ్వరరావు సైకిలుమీద వెళుతూవుండగా గాంధీనగరంలో వెనుకనుంచి వస్తున్న 3 వ నంబరు బస్సు డీకొన్నది. ఆ బాలుడు అక్కడికక్కడే మరణించాడు.

వెంకటేశ్వరరావు సైకిలుషాపులో పని చేస్తున్నాడు. మధ్యాహ్న భోజనానికి వెళుతూవుండగా ఈ దుర్ఘటన జరిగింది.

అయితే పట్టపగలు సర్వీస్ స్టేషన్ క్రీమూరి కేసు రికార్డుచేసే దర్యాప్తు ప్రారంభించారు. డ్రైవరును అరెస్టు చేశారు.

# అఖిల భారత స్థాయిలో ఐక్య సంఘటన

## అనివార్యమని ఆచార్య రంగా వివరణ

("ఆంధ్రజ్యోతి" వార్తలు) విజయవాడ, డిసెంబర్ 20—

ఇండియావంటి కుల వ్యవస్థగల దేశంలో బ్రిటన్‌లోవలె రెండు పార్టీల పార్లమెంటరీ ప్రజాస్వామ్యం సాధ్యపడదని తాము ఇప్పుడు గుర్తించామని స్వతంత్రపార్టీ నాయకులు ఆచార్య ఎన్. జి. రంగా నేడిక్కడ పేర్కొన్నారు.

ఆచార్య ఎన్. జి. రంగా నేటి ఉదయం ఇక్కడ ప్రెస్‌క్లబ్ సమావేశంలో ప్రసంగిస్తూ, రాజాజీ ఎటి, నన్నెందు సంబంధాల గురించి రాజకీయ రంగంలో ప్రవేశించగలమని ప్రకటించినప్పుడు తాము రెండు పార్టీల వ్యవస్థను దృష్టిలో ఉంచుకొన్నామని, అంతేగాని ఇంత ప్రజాస్వామ్య పద్ధతితో చేతులు కలిసి, బహుముఖ ప్రతిపక్ష ఐక్య సంఘటన లేదా సంయుక్త విధాయక్‌దళ్ ఏర్పాటుకు కృషి చేయలేదని అన్నారు.

కాంగ్రెసు, జనసంఘం, కమ్యూనిస్టు పార్టీలకు తోడు ఉన్నదిన్న పార్టీలు కూడా వున్నాయని, వాటి మనుగడను కూడా పరిగణనలోకి తీసుకొనవలసి వచ్చిందని అందుచేత సంయుక్త విధాయక్‌దళ్ వంటివి ఏర్పాటుచేయడం అనివార్యమవుతున్నదని ఆయన అన్నారు.

కేంద్రంలో వున్న ప్రభుత్వం సమర్థమైనది కాదు అని, దానికి మెజారిటీ లేదని, అయితే దానిని సమర్థించే పార్టీలు కూడా బహిరంగంగా తాము అటి తోడ్పాటును ఇస్తున్నట్టు చెప్పడంలేదని ఆచార్య రంగా అన్నారు.

కేంద్ర మంత్రివర్గంలో చేరినా, చేరకపోయినా, తామకేంద్ర ప్రభుత్వాన్ని సమర్థిస్తున్నామని అని ప్రకటించకపోగా, ప్రధాని కూడా ఇంత పార్టీలతో పొత్తు పెట్టుకొన్నట్టు చెప్పడంలేదని ఆయన అన్నారు.

అయితే ఈ ప్రభుత్వాన్ని గద్దెదించేటికి ప్రతిపక్షాలకు లేదని ఆయన అన్నారు. అందుచేతనే తిరిగి ప్రజల వద్దకు వెళ్ళి వారి తీర్పును కోరడానికి తాము కూడా సిద్ధమేనని ఆయన అన్నారు.

నియంత్రృత్వమంటే తాము భయపడడం లేదని, ఇందుకు పాకిస్తానే ఉదాహరణ అని ఆచార్యరంగా అన్నారు. శ్రీ కరియప్ప మాదన గురించి ప్రశ్నించగా తాను మిలిటరి ఎదిపాలనకు వ్యతిరేకినని, అయితే ఎక్కడ బెంగాల్ వంటి రాష్ట్రాలలో అత్యయిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవచ్చునని అన్నారు.

రష్యావంటి బలమైన దేశంలోనే స్వేచ్ఛపట్ల ప్రజలకు మమకారం పోలేదని, నియంత్రృత్వం వచ్చినా ఇండియాలో కూడా స్వేచ్ఛపట్ల ప్రజల మమకారం వచ్చివోదని ఆయన అన్నారు నియంత్రృత్వ దేశమైన రష్యాలోనే కృశ్చేవ్ వచ్చిన తరువాత అనేక అడ్డంకులు మారాయని, మానవునికి మనసు అంటూ వున్నంతవరకూ స్వేచ్ఛ ఏపాటు దానని ఆచార్యరంగా అన్నారు.

ఒక ప్రశ్నకు ఆయన జవాబు చెబుతూ, పార్లమెంటును బహిష్కరించే ప్రశ్నలేదని అన్నారు. రాజకీయాల రద్దు విషయం ప్రస్తావించి, ప్రభుత్వం ఇచ్చిన హామీలను గౌరవించాలని మాత్రమే తాము కోరుతున్నామని అన్నారు.

జనసంఘం, స్వతంత్ర, పాతకాంగ్రెసు ఐక్యసంఘటన ప్రతిపాదన గురించి అడిగిన ప్రశ్నకు ఆయన జవాబు చెబుతూ ప్రజాస్వామ్య సంరక్షణే ఈ పార్టీల లక్ష్యమని, అదే వీటిని ఐక్యంచేసే ప్రాతిపదిక అని వివరించారు. ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లే ప్రమాదం వున్నదని అందుచేత ప్రజాస్వామ్య పక్షం పక్షాన్ని కృషి అవసరమని ఆయన అన్నారు.

### రాజ్యాంగ పరిషత్

కొత్తగా రాజ్యాంగ పరిషత్‌ను ఏర్పరచాలని అనే ప్రశ్నకు ఆయన జవాబు చెబుతూ, దానిని ఎలా ఏర్పరచాలి అనేది ఇంకా అర్థం కాకుండా ఉన్నదని అన్నారు. రాజ్యాంగాన్ని తరచు మార్చడం మంచిదికాదని, కొత్త రాజ్యాంగ పరిషత్‌ను అనివార్యమైన పరిస్థితిలోనే ఏర్పరచాలని అన్నారు. అటి పరిస్థితి వున్నదని తాను భావించడంలేదని అన్నారు.

### తెలంగాణా

రెండు తెలుగు రాష్ట్రాలు వుండడం హానికరం కాదని, అవు హింసా రాష్ట్రాలు అవ్వాయని ఆచార్యరంగా ఒక ప్రశ్నకు జవాబు చెబుతూ అన్నారు.

పిడిపిటి ఉప ఎన్నిక తరువాత మనం గుణపాఠం నేర్చుకొనాలని అన్నారు. తెలుగు మాట్లాడే ప్రజలకు రెండు పరిపాలనా విభాగాలుండవచ్చునని ఆయన అన్నారు.

సభకు ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు శ్రీ పి. పుల్లయ్య అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ పి. వెంకట్రావు స్వాగతం చెప్పారు. సంయుక్త కార్యదర్శి శ్రీ బి. వెంకటేశ్వరరావు వందనసమర్పణ చేశారు.

## చేనేత వస్త్రాల షోరూం

విజయవాడ డిసెంబరు 20— ఆంధ్ర చేనేత సహకార సంఘం షోరూముకు నేటి ఉదయం జిల్లా కలెక్టర్ శ్రీ పి. ఎస్. కాత్ర ప్రారంభోత్సవం చేశారు.

సమావేశానికి విజయవాడ మునిసిపల్ చైర్మన్ డాక్టరు గిద్దే పూర్ణచంద్రరావు అధ్యక్షత వహించారు.

డైరెక్టర్లబోర్డు అధ్యక్షులు శ్రీ టి. రామకృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో 147 చేనేత కొట్లు కలవని అన్నారు. దాలకాలం నుంచి ఇస్తున్న రిబేటును ప్రభుత్వం నిలిపివేసిందని, దాన్ని వెంటనే మరల మంజూరు చేయాలని ఆయన అన్నారు.

శ్రీ ప్రకాశం కొటయ్య మాట్లాడుతూ, నూతన పద్ధతులలో పరిశ్రమలను నిర్వహిస్తున్నందుకు అభినందించారు.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వోద్యోగులకు అన్ని వస్త్రాలను అందజేయాలనని తెలియజేశారు.

శ్రీమతి మణికొండ అన్ని వస్త్రాల వస్త్రాలను తీసుకొనే కార్యక్రమానికి ప్రారంభోత్సవం చేశారు.


## గుంటూరు కోఆపరేటివ్ లాండ్ మార్టిగేజ్ బ్యాంకి డైరెక్టర్ల ఎన్నిక

గుంటూరు తాలూకా బండారువల్లి గ్రామ కాపురస్తుడు ముప్పాళ్ళ పానయ్య ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు :

"నేను 23-12-70 వ తేదీ గుంటూరు కోఆపరేటివ్ లాండ్ మార్టిగేజ్ బ్యాంకికి జరిగే డైరెక్టర్ల ఎన్నికకు నల్లపాడు గ్రామంనుంచి 15-12-70 వ తేదీన నామినేషన్ దాఖలు చేశాను.

"నేను ఎడమ పై ఉదహరించిన ఎన్నికలో పోటీ చేయదలచుకొనలేదని గుంటూరు కోఆపరేటివ్ లాండ్ మార్టిగేజ్ బ్యాంకి సభ్యులకు తెలియజేస్తున్నాను"

ఇట్లు,

ముప్పాళ్ళ పానయ్య.

## ట్రైనింగు

మంగళగిరి పంచాయితీ సమితి సాంఘిక సంక్షేమ, కుటుంబ నియంత్రణ కేంద్రములో, శిక్షణ పొందుటకు గుంటూరు జిల్లాకు చెందిన హరిజన స్త్రీ అభ్యర్థులు నుండి తి. 10-1-71 తేదీ లోపల దరఖాస్తులు కోరబడినవి.

1. వయసు : 18 సం॥ నుండి 25 సంవత్సరాలలోపల యుండవలయును.
2. విద్యార్హత : 8 వ తరగతి ఉత్తీర్ణులై యుండవలయును.
3. ఒక్కొక్క విద్యార్థికి నెలకు రు. 25/- లు చొప్పున సమ్మేళనము ఇవ్వబడును. 1971 ఫిబ్రవరి 1 వ తేదీనుండి ఒక సంవత్సరకాలము శిక్షణ ఇవ్వబడును.
4. హరిజన స్త్రీ అభ్యర్థులను మాత్రమే యీ కేంద్రములో ప్రవేశము.

దరఖాస్తు ఫారములు మరియు వివరములకు సమితి ఆఫీసునందు ఇవ్వబడును.

(Sd) A. Mohana Rao.

*Block Development Officer, Panchayati Samithi, Mangalagiri.*

## శ్రీ పద్మాలయ్ సాహిత్య పదావళి (రిజిష్టర్డు)

*పదావళి నెం. 1 ముగింపు తేదీ 31-12-70 వ తేదీ వరకు పొడిగింపు. కీ సొల్యూషన్ 5-1-71 వ తేదీన ఆంధ్రపత్రిక, ఆంధ్రజ్యోతి దైనికలలో.*

ఎక్కువ ఎంట్రీలు పంపినవారికి కన్సొలేషన్ బహుమతులు.

మొదటి బహుమతి రు. 200 || మూ బహుమతి రు 100
రెండో బహుమతి రు. 150 || నాలుగో బహుమతి రు. 75

వివరములకు 25-11-70 వ తేదీ పని పిక్లిగాని, 1-1-71 వ తేదీ పత్రిక పిక్లిగాని చూడండి లేదా దిగువ అడ్రసుకు వ్రాసి ఎంట్రీ ఫారములు, వివరములు పొందండి

శ్రీ పద్మాలయ్ సాహిత్య పదావళి (రిజిష్టర్డు)
సాతులూరు (P.O) — గుంటూరు జిల్లా.

## నిర్యాణం

శ్రీమతి అన్నపూర్ణమ్మగారు

17-12-70 గురువారం ఉదయం 11-45 గంటలకు స్వర్గస్థులైనారు

27-12-70 ఆదివారం పెద్దకర్మ పెనుమలూరులో మా స్వగృహమందు జరుపబడును.

కీ॥ వెంకట సత్యవరి ప్రసాదరావు (భర్త)

కీ॥ రామమోహేశ్వరరావు

కీ॥ రామకోటేశ్వరరావు (కుమారులు)

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd Vijayawada-2,
Editor : Narla Venkateswara Rao


# హిందూస్థాన్ జెన్ 7 1/2 సీటర్ వేనుల్లు వస్తున్నవి

ప్రారంభంలో తక్కువ ఖర్చులు—దూర ప్రయాణాలపై తిరగడానికి ఖర్చు తక్కువ

(మామూలివి & ఫుల్ ఫార్వర్డ్ కంట్రోల్ మోడల్స్)

- దీనితో దీటైన ప్రక్కలలో దీని ధర తక్కువ—కాగా ఆకర్షణపోయే పెట్టుబడి తక్కువ.
- శక్తిమంతమైన కొత్త ఇంజిన్ పోర్డ్ డిపెండెంట్ ఇంజిన్ 5480 సిసి. (330 క్యూ. అం.) 112 హార్స్‌పవర్ (యస్‌ఎఎ) వరకు ఇస్తుంది. తక్కువ ఖర్చులో అవసరాలకు ఉద్దేశించబడింది. వ్యూయెల్ ఖర్చు తక్కువ.
- పెద్ద ఆయుగురం బహు తక్కువ కనుక వెంట వెంటనే హార్పవక్కర్లేదు. రీట్రెడ్‌లుకూడా అవసరం వుండదు.
- సవరణం తేలిక—స్టీరింగ్ తేలికగా వుంటుంది. చిన్న సందులలోకూడా తేలిగ్గా తిరగవచ్చు. పెర్వో బహాకారంతో పనిచేసే ఎయిర్ ప్రెషర్ బ్రేక్‌లు వున్నందున డ్రైవర్‌కు అలసట వుండదు. పైగా తక్కువగా పనిచేయడాని అవకాశమిస్తుంది.
- బహుదిట్టమైన వ్రంట్ యాక్సిల్ 3738 కిలోలు (8200 పౌండ్లు) వెనుకప్రక్క యాక్సిల్ 8182 కిలోలు (18000 పౌండ్లు).
- పేరియుబర్ పేవన—పేరపేవన—3.94 యం. (155"). 4.24 యం. (167") పరియు 4.55 యం. (179") పేవంలో దొరకగలవు. జి.వి. డబ్లియు. 11000 కిలోలు. (24250 పౌండ్లు).

అన్ని రాష్ట్రాలలోను సేల్స్ రిప్రజెంటేటివ్‌లు, సర్వీసు ఇంజనీరులు వున్నారు.

HM

హిందూస్థాన్ మోటార్స్ లిమిటెడ్,
ఉత్తరపారా, హూగ్లీ,
పశ్చిమ బెంగాల్.




డీలర్లు: తమిళనాడు— జనరల్ మార్కెటింగ్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్ కం: మద్రాసు * బిస్‌రాక్ మోటార్స్ ప్రై. లి., మద్రాసు * సేమ్సు మోటార్సు (ఇండియా) లి., కోయంబత్తూరు * కాళీ అండ్ పేకు, కుంభకోణం * ఎఆర్. ఎ. పెంబగనాడార్ అండ్ పి. వి. వి. బాలసుబ్రమణ్యనాడార్, మధుర * యస్. జి. జయరాజ్‌నాడార్ అండ్ సన్సు, మధుర * ఎఆర్. ఎ. పెంబగనాడార్ అండ్ పి. వి. వి. బాలసుబ్రమణ్యనాడార్, పాలయమ్‌కొట్టాయ్ * యస్. జి. జయరాజ్ నాడార్ అండ్ సన్సు, పాలయమ్‌కొట్టాయ్ * ఎఆర్. ఎ. పెంబగనాడార్ అండ్ పి. వి. వి. బాలసుబ్రమణ్య నాడార్, సేలం * ది పాప్యులర్ ఆటోమొబైల్స్ లిమిటెడ్, తిరుచిరాపల్లి * ఎమ్. ఓ. హుసేన్ కె. మారికర్, కరికల్ * ఆంధ్రప్రదేశ్ : ఆటో సేల్స్ లి., సికింద్రాబాద్ * ఆటో సేల్స్ లిమిటెడ్, విజయవాడ * శ్రీ కృష్ణా మోటారు అండ్ ఇంజనీరింగు వర్క్సు, విజయనగరం—కేరళ : మారికర్ (మోటార్స్) లిమిటెడ్, త్రివేంద్రం—మైసూర్ : ఇండియా గరాజ్, బెంగుళూరు * ది యునైటెడ్ ట్రేడింగ్ కార్పొరేషన్ అండ్ పర్చుషాస్ (ప్రై.) లిమిటెడ్, మెంగుళూరు.

సబ్ డీలర్లు: ఆంధ్రప్రదేశ్— శ్రీనివాస్ ఆటో మొబైల్స్, భీమవరం * సర్వారాయ ఎజన్సీస్, రాజమండ్రి—మైసూరు : వాసుదేవ ఆటో మొబైల్స్, బళ్ళారి * రాజా సర్వీస్ స్టేషన్, చిక్‌మగలూర్ * ఎ. ఎస్. కామత్, మెర్కారా * వెంకట్ సర్వీసు, మైసూరు * విజయ సర్వీస్ స్టేషన్, షిమోగా.




పెద్ద చిన్న అనే తారతమ్యం లేకుండా, తమ ఖాతాదారులందరికీ, స్టేట్ బ్యాంక్ సమకూర్చే అనేక సేవా సౌకర్యాలలో సేఫ్ డిపాజిట్ లాకర్లు ఒకటి. స్టేట్ బ్యాంక్‌లో ఖాతా ఉంటే, మీ బ్యాంకింగ్ అవసరాలన్నీ ఒకేచోట మీకు లభ్యమౌతాయి.

నగరాలలో, పట్టణాలలో మరియు గ్రామాలలో స్టేట్ బ్యాంక్ అనేక కార్యాలయాలను కలిగియుండటం వల్ల్య వాటిలో ఒకటి మీకు సౌలభ్యమైనచోట తప్పక ఉండితీరుతుంది.

**స్టేట్ బ్యాంక్ — మిక్కిలి చిన్న వారికి కూడా సేవజేసే మిక్కిలి పెద్ద బ్యాంక్**